# తుదిపలుకు

పాఠక మహాశయులకు,

సంఘమిత్ర కార్యవర్గాన్ని అభినందిస్తూ, ఉత్సాహపరుస్తూ చాలా ఉత్తరములు, ఈ-మెయిల్స్ వచ్చాయి. సంఘమిత్ర పాఠకులకు ధన్యవాదములు తెలుపుతూ, మీ(రు) పత్రిక్పై అభిప్రాయమును తెలియజేయుటద్వారా మాకు దిశానిర్దేశమును కలుగజేస్తున్నారని భావిస్తాము. మీరు హర్షించే శీర్షికలతో సంఘమిత్రను ప్రచురించడానికి మా శక్తి మేరకు ప్రయత్నం చేస్తున్నాము. పత్రికను ఇంకా చక్కగా తీర్చిదిద్దడానికి సూచనలను ప్రతిపాదించిన పాఠకులకు ధన్యవాదములు. వాటిని త్వరలో అమలు పరచడానికి కృషిచేస్తున్నాము.

సంఘమిత్రలోని సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం!, బాలమిత్ర శీర్షికలకు అతి తక్కువ సమాధానములు వచ్చాయి. బహుశా గత సంవత్సరము పత్రిక వెలువడకపోవడం దీనికి కారణమై ఉండవచ్చు. మీ బంధువులకు, స్నేహితులకు, పొరుగువారికి సంఘమిత్రను గురించి తెలియజేయండి.

ఈ సంచికలోని పద'చదరంగం', సమస్యల'తోరణం', చెప్పుకోండి చూద్దాం! సమాధానములు సెప్టెంబరు 15 వ తేదీ లోగా ఇ-మెయిల్ ద్వారాగాని, తపాలా (Postal) ఉత్తరము ద్వారా గాని క్రింది నీయబడిన చిరునామాకు పంపగలరు. మీ పిల్లలచేత బాలమిత్ర భాగము చదివించండి. మీరు కూడా ఈ శీర్షికలకు ఏవైనా కథలు, వ్యాసములు, పదచదరంగములు పంపవచ్చు. విజేత అయ్యేందుకు గడువులోపల సమాధానములు పంపవలసి ఉంటుంది. ప్రయత్నించండి మరి. విజయోస్తు!

మన పెద్దలు చెప్పినట్లు 'నూతిలోని నీరు తోడుతున్న కొలది ఊరుతుంటుంది. అలాగే విజ్ఞానముకూడా పంచినకొద్దీ పెరుగుతుంది. ఇక్కడ నష్టపోయేదేమీలేదు.' కావున నలుగురికి ఉపయోగపడుతుందని అనుకునే ఏ విషయము పైన అయినా శీర్షికలను పంపండి. దానిని ఎలా ప్రచురించాలో అది మేము చూసుకుంటాం. మీ రచనలను గాని, వివిధ శీర్షికలను గాని susri@sanghamitra.org <mailto:susri@sanghamitra.org> కి పంపండి.

**గమనిక**: సమాధానములు పంపుటకు ఆఖరు తేదీ **సెప్టెంబరు 15**.

సంపాదక బృందం.

మా చిరునామా:

Editor, Sanghamitra,
1620 Strecker Ridge Ct.,
Wildwood
MO 63011.

Phone : (314) 395-9516

E-mail :
susri@sanghamitra.org
లేదా
ainapura@yahoo.com